**SET-4**

**Series HRK** **Code No. 57**

Roll No. | | | | | | | |

Candidates must write the Code on the title page of the answer-book.

- Please check that this question paper contains **11** printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **13** questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# SUMMATIVE ASSESSMENT – II

# తెలుగు తెలంగాణ

# TELUGU TELANGANA

*సమయం : 3 గంటలు* *మొత్తం మార్కులు : 90*

*Time allowed : 3 hours* *Maximum Marks : 90*

*The Question Paper is divided into* ***four*** *sections :*

Section A : Reading Comprehension *12 marks*

Section B : Writing *14 marks*

Section C : Grammar *20 marks*

Section D : Literature *44 marks*

## విభాగం - ఎ

**1.** ఈ కింది గద్యాంశాన్ని చదివి అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఎంచుకుని రాయండి : *6×2=12*

కథాసన్నివేశాలకు చిత్రరూపమిచ్చి ప్రేక్షకులకు వాటిని చూపిస్తూ కథాగానం చేసే పద్ధతిని ‘పట ప్రదర్శన’ అంటారు. ఆరుగజాలనుండి పదిగజాల వెడల్పు కలిగిన వస్త్రం మీద గీయబడిన దృశ్యాలను ‘పటం’ అంటారు. ఆచిత్రాల ఆధారంగా కథ చెప్పడమే ‘పట ప్రదర్శన’. పాల్కురికి సోమనాథుని బసవపురాణంలో వీరి ప్రస్తావన ఉంది. వీరు పురాణాలలోని ఘట్టాలను రసవత్తరంగా పాడి వినిపిస్తారు. కలంకారీ చిత్రకారుల వద్ద వీళ్ళు ఎడ్పటికప్పుడు చిత్రాలు గీయించుకుంటారు. ఇప్పుడు ఈ పటాలను చిత్రించ గలిగేవాళ్ళు చాలా కొద్దిమందే ఉన్నారు. ఈ చిత్రపటాల సంప్రదాయం తెలంగాణాలో బలంగా ఉంది. కులాలు వృత్తులు, పరికలాలు ఎలా వచ్చాయో పురాణాల నుండి తీసుకున్న కథల ద్వారా వీరు పాడి వినిపిస్తారు. తెలంగాణలో పన్నెండు రకాల పటసంప్రదాయాలను ప్రదర్శించే వారున్నారు. కథాగాన సంప్రదాయానికి చెందిన కళాప్రదర్శన వీరి సొంతం. కళారూపాలుగా ఉన్న పటాలను కాపాడుకొని భావితరాలకు తెలియజేయడం మన కర్తవ్యం.

**ప్రశ్నలు :**

(i) ‘పటం’ చిత్రంచడానికి ఎంత వస్త్రం తీసుకుంటారు ?

(అ) ఒకటి నుండి రెండు గజాలు

(ఆ) పది నుండి ఇరవైగజాలు

(ఇ) మూడు నుండి ఐదు గజాలు

(ఈ) ఆరు నుండి పది గజాలు

(ii) పట ప్రదర్శనలో దేనిని ఆధారంగా తీసుకుంటారు ?

(అ) గానం

(ఆ) చిత్రం

(ఇ) నాట్యం

(ఈ) సంగీతం

(iii) పాల్కురికి సోమనాథుని ఏ రచనలో ఈ పటప్రదర్శన ప్రస్తావన ఉంది ?

(అ) బసవ పురాణం

(ఆ) మార్కండేయ పురాణం

(ఇ) కార్తీక పురాణం

(ఈ) బ్రహ్మాండ పురాణం

(iv) పటాలు ఏ చిత్రకారులు గీస్తారు ?

(అ) అద్దకం పనివారు

(ఆ) ఆధునిక చిత్రకారులు

(ఇ) కలంకారీ చిత్రకారులు

(ఈ) శిల్పం చెక్కేవారు

(v) తెలంగాణలో ఎన్ని పట సంప్రదాయాలు ఉన్నాయి ?

(అ) పన్నెండు

(ఆ) పది

(ఇ) పదకొండు

(ఈ) తొమ్మిది

(vi) పట ప్రదర్శనలో పురాణాలనుండి తీసుకున్న కథలలో వారు ఏమి తెలుపుతారు

(అ) భూమి, సూర్యుడు ఎలా ఏర్పడ్డాయో

(ఆ) మానవజాతి ఎలా ఏర్పడిందో

(ఇ) పటాలు ఎలా ఏర్పడ్డాయో

(ఈ) వృత్తులు, పరికరాలు ఎలా వచ్చాయో

## విభాగం – బి

**2.** కింద సూచించిన పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి : *1×8=8*

తమ ఊరిలో క్రీడానైపుణ్యం కలిగిన పిల్లలు ఎందరో ఉన్నారని వారికి తగిన శిక్షకులను నియమించి ఆటల శిక్షణకు చక్కని క్రీడాప్రాంగణం కట్టించమని కోరుతూ శివకుమార్, జ్యోతినగర్, సిద్ధిపేట, కరీం నగర్ జిల్లా నుండి తెలంగాణా రాష్ట్ర క్రీడాశాఖ అధికారికి రాసినట్లుగా లేఖ రాయిండి.

**3.** నీపేరు సంధ్య, నల్గొండ జిల్లాలోని వివేకానంద విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్నావు. ఈ మధ్య మద్రాసులో వచ్చిన వరదల వలన సర్వస్వము కోల్పోయిన వారికి మీ పాఠశాల విద్యార్థులు సహాయం చేసారు. ఈ క్రింది విషయాలను ఆధారంగా చేసుకొని ఒక దిన పత్రికకు ఒక వార్తా నివేదిక నూరుపదాలలో తయారు చేయండి. *1×6=6*

స్వచ్ఛంద సేవకులైన విద్యార్థులు – ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరించటం – పుస్తకాలు, దుస్తులు ఇతర సామగ్రి సేకరించటం – బియ్యం, పప్పులువంటి ఆహారపదార్థాలు సేకరించటం – బాధితులకు అందించటం సేకరించిన ధనాన్ని ప్రధానమంత్రి సహాయ నిధికి సమర్పించటం – పాల్గొనిన విద్యార్థులకు ప్రశంసలు.

## విభాగం – సి

**4.** కింది పద్యపాదానికి గణవిభజన చేసి దిగువ నీయబడిన ప్రశ్నలకు కిందగల జవాబులలో సరియైన దానిని ఎన్నుకొని రాయండి : *4×1=4*

ఆవైకుంఠములోని భర్మమణి సౌధాగ్రంబుపైలచ్చిదా

(i) పై పద్యపాదంలో గల గణాలు ఏవి ?

(అ) భ, ర, న, భ, భ, ర, వ

(ఆ) మ, స, జ, స, త, త, గ

(ఇ) స, భ, ర, న, మ, య, వ

(ఈ) న, జ, భ, జ, జ, జ, ర

(ii) పై పద్యపాదం ఏ వృత్త పద్యానికి చెందినది ?

(అ) శార్దూలం

(ఆ) ఉత్పలమాల

(ఇ) చంపకమాల

(ఈ) మత్తేభం

(iii) పై పద్యపాదంలోని అక్షరాల సంఖ్య ?

(అ) 17

(ఆ) 18

(ఇ) 19

(ఈ) 20

(iv) పై పద్యపాదంలో యతిమైత్రి ఎన్నో అక్షరము ?

(అ) 11వ అక్షరం

(ఆ) 12వ అక్షరం

(ఇ) 13వ అక్షరం

(ఈ) 14వ అక్షరం

**5.** క్రింది ప్రశ్నల దిగువ ఇచ్చిన జవాబులలో సరియైన జవాబును ఎంచుకొని రాయండి : *4×1=4*

(i) "జాలు వారుతున్న కన్నీళ్ళు ఆకుర్రవాడి తల మీద పడుతున్నాయి ముత్యాల్లా" ఇందు ఏ అలంకారము గలదు.

(అ) అతిశయోక్త్యలంకారము

(ఆ) క్రమాలంకారము

(ఇ) ఉపమాలంకారము

(ఈ) అర్థాంతర న్యాసాలంకారము

(ii) క్రమాలంకారమునకు ఉదాహరణ

(అ) తల్లి ఒడి వంటి పల్లెసీమల్నొదిలి.

(ఆ) వరదనీటితో ఆ నగరం సముద్రంలామారంది.

(ఇ) వివేకానందుడు ప్రపంచానికి సందేశం ఇచ్చాడు మహనీయులు చేయలేని పని లేదు కదా !

(ఈ) లక్ష్మీ సరస్వతులు, సిరిసంపదలను జ్ఞానాన్ని ప్రసాదిస్తారు.

(iii) 'సమర్థించ వలసిన అర్థాన్ని సమర్థించుట' ఇది ఏ అలంకార లక్షణము.

(అ) క్రమాలంకారము

(ఆ) అర్థాంతర న్యాసాలంకారము

(ఇ) అతిశయోక్త్యలంకారము

(ఈ) ఉపమాలంకారము

(iv) అతిశయోక్త్యలంకార లక్షణము

(అ) చెప్పవలసిన దానికన్న ఎక్కువ చేసి చెప్పుట

(ఆ) ఒక దానిని చూసి మరొకటిగా భ్రమించుట

(ఇ) సమర్థించ వలసిన అర్థాన్ని సమర్థించుట

(ఈ) రమ్యమగు పోలికను చెప్పుట

**6.** ప్రశ్నల దిగువ ఇచ్చిన సమాధానాలలో సరియైన దానిని ఎన్నుకొని రాయండి : *4×1=4*

(i) ఆ, ఈ, ఏ అను సర్వనామములను ఏమంటారు ?

(అ) కడాదులు

(ఆ) పేదాదులు

(ఇ) ఏమ్యాదులు

(ఈ) త్రికములు

(ii) 'వారు పోరు' ఇది ఏ సంధికి ఉదాహరణ

(అ) గసడదవాదేశ సంధి – ప్రవృత్తి

(ఆ) గసడదవాదేశ సంధి – అప్రవృత్తి

(ఇ) గసడదవాదేశ సంధి – వైకల్పికం

(ఈ) గసడదవాదేశ సంధి – అన్యవిధము

(iii) ద్రుత ప్రకృతికములు కాని వాటిని ఏమంటారు ?

(అ) ఊష్మములు

(ఆ) కళలు

(ఇ) స్థిరములు

(ఈ) అంతస్థములు

(iv) విశేషణ విశేష్యములకగు సమాసమును ఏమంటారు ?

(అ) బహువ్రీహి

(ఆ) ద్వంద్వ

(ఇ) ద్విగు

(ఈ) కర్మధారయ

**7.** కింది జాతీయాల్లో **రెండింటికి** అర్థాలురాసి సొంతవాక్య ప్రయోగం చేయండి : *2×2=4*

(i) కుడ్తిలోపడ్డ ఎల్క

(ii) కత్తి మీదసాము

(iii) స్వస్తి చెప్పు

(iv) పీనుగ సింగారం

**8.** కింది సామెతలలో **నాల్గింటికి** అర్థాలు రాయండి : *4×1=4*

(i) కొన్నది బింకెడు కొసరేది లొట్టెడు.

(ii) ఎవరికి వారే యమునా తీరే.

(iii) గోరుచుట్టు మీద రోకటి పోటులా.

(iv) పులిని చూసి నక్క వాత పెట్టు కొన్నట్లు.

(v) మొక్కై వంగనిది మానై వంగునా.

(vi) ఏనుగు కూసున్నా గుర్రమంతెత్తు.

(vii) అందితే జుట్టు అందకపోతే కాళ్ళు.

(viii) కొండ నాలుకకు మందువేస్తే, ఉన్న నాలుక ఊదిందట.

## విభాగం – డి

**9.** (i) కింది వాక్యాలలోని పర్యాయ పదాలు గుర్తించి రాయండి : *2×2=4*

(అ) సమస్తలోకాలకు భాస్కరుడు ప్రత్యక్షదైవం. అహిమకరుని అస్తిత్వంలేని భూమిపై జీవులు బ్రతకడం కష్టం.

(ఆ) ఝాన్సీ లక్ష్మీబాయి కదనంలో కత్తిదూసింది. కాని బ్రిటిష్ వారితో జరిపిన సమరంలో ప్రాణాలు పోగొట్టుకుంది.

(ii) కింది వాక్యాలలోని గీత ఉంచిన పదాల యొక్క నానార్థాలను రాయిండి : *2×2=4*

(అ) తరువు యొక్క **స్కంధము** నా **స్కంధము** పై బడినది.

(ఆ) ఆ **చిత్రము**ను చూచినవారు ఎంతో **చిత్రంగా** ఉంది అనుచున్నారు.

(iii) కింది వాక్యాలలోని ప్రకృతి – వికృతులను గుర్తించండి వేరు చేసి రాయండి : $4\times\frac{1}{2}=2$

(అ) శ్రీరామనవమికి **పంక్తిలో** కూర్చొని పూజచేసినవారు తరువాత బంతిలో కూర్చొని భోజనాలు చేసారు.

(ఆ) దశరథుడు యజ్ఞం చేసెను **యజ్ఞంము** నుండి వచ్చిన యజ్ఞపురుషుడు పాయసపాత్ర ఇచ్చెను.

(ఇ) **బిచ్చము** అడగటం చాలాహేయమైన పని. భిక్షుకులకు భిక్ష ఇవ్వటం ఉదారమైన పని.

(ఈ) యాదగిరి గుట్ట మీద జాతర జరుగుతుంది. ఆ **యాత్ర** కన్నుల పండుగగా ఉంటుంది.

**10.** కింది ప్రశ్నలలో **రెండింటికి** నూరు పదాలలో సమాధానములు రాయిండి : *2×4=8*

(అ) ఈ నాడు పట్టణాలలో జనాభా అధికమవ్వడం వలన కలిగే ఇబ్బందులు ఏమిటి ?

(ఆ) పత్రికలలోని సంపాదకీయాలకు సాధారణ వార్తాంశాలకు మధ్యనున్న భేదాలేవి ?

(ఇ) 'గోలకొండ పట్టణము' అను పాఠ్యభాగము ఏ వ్యాస సంపుటినుండి గ్రహింపబడినది. రచయితను గురించి నీకు తెలిసినది రాయుము.

(ఈ) గోలకొండ వైభవాన్ని, నాటి పట్టణ విశేషాలను వివరించండి.

**11.** కింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి : *1×8=8*

భవదీయార్చన సేయుచో బ్రథమ పుష్పంబెన్న సత్యంబు, రెం
డవపుష్పంబు దయాగుణంబతి విశిష్టం బేక నిష్ఠా సమో
త్సవ సంపత్తి తృతీయ పుష్పమది భాస్వద్భక్తి సంయుక్తియో
గ విధానంబని లేని పూజల మదింగైకోవు సర్వేశ్వరా !

అనవుడు నల్ల నవ్వి కమలానన యిట్లను, లెస్సగాక, యో
మునివర ! నీవు శిష్యగణముంగొని చయ్యన రమ్ము విశ్వనా
ధుని కృష పేర్మి నెందఱతిథుల్ చను దెంచినగామ ధేనువుం
బని గొనునట్లు పెట్టుదు నపారములైన యభీప్సితాన్నముల్

**12.** కింది ప్రశ్నలలో **రెండింటికి** నూరుపదాలలో సమాధానాలురాయండి : *2×4=8*

(అ) కంచర్లగోపన్న రాముని గొప్పదనాన్ని ఏ విధంగా చాటి చెప్పవచ్చు అన్నాడు ?

(ఆ) 'జీవనభాష్యం' రచించిన కవినిగురించి నీకు తెలిసినది రాయుము.

(ఇ) వ్యాసుని వ్యక్తిత్వాన్ని, పాత్రస్వభావాన్ని వివరించండి.

(ఈ) మంచి పంటలు పండించడానికి రైతు చేసే శ్రమ ఎలాంటిదో వివరించండి.

**13.** కింది ప్రశ్నలలో **రెండింటికి** నూట ఇరవైపదాలలో జవాబురాయండి : *2×5=10*

(అ) శ్రీరాముడు ఆదర్శపురుషుడని నిరూపించండి.

(ఆ) హనుమంతుడు సీతాన్వేషణకై బయలుదేరిన విధమెట్టిది ?

(ఇ) రామరావణ యుద్ధాన్ని గురించి రాయండి.

(ఈ) రామాయణం లోని స్నేహధర్మాన్ని గురించి రాయండి.